

క్రైస్తవ మాసపత్రిక
కృపా వాక్యము
www.preacherstrainingschool.in
అక్టోబరు
2024

Editor:
**Dr. K.G. Kumar,** Founder, President & Director, Preachers Training Schools

ఈ సంచికలో . . .

1. దేవునిచే నిర్మితమైన వివాహ బంధము - కె.జి. కుమార్
2. సరియైనవాటిని కలిగియుండు - డి. శ్రీధరరావు
3. నీ చూపును అదుపులో ఉంచుకొనుచున్నావా? - పి. చంద్రశేఖర్
4. ఓ జీవన నేస్తమా జాగ్రత్త ! - 132 - కె. సంధ్యారాణి
5. పరిశుద్ధాత్మతో ప్రార్థన (ప్రసంగ వ్యాసము) - కె.జి. కుమార్

**OWNERSHIP INFORMATION:**

| | | |
|---|---|---|
| Publisher | : | Dr. K.G. Kumar |
| Printer | : | Mr. G. Venkateswarao |
| Owner | : | Dr. K.G. Kumar |
| Printing Press | : | Near Pindala Tank<br>Jawahar Street<br>Kakinada-533003 |
| Place of Publication | : | Turangi, Kakinada-533 016<br>D.No.7-113, Ravindranagar,<br>Turangi, Kakinada-533 016,<br>E.G.Dist., A.P., |
| Periodicity of Publication & Language | : | Monthly, Telugu & English |
| Nationality | : | Indian |

సింగిల్ కాపీ : 20/- సంవత్సరపు చందా : 200/- జీవితకాలపు చందా : 1500/-

మీచందాను ఈ దిగువ బ్యాంకు అకౌంట్కైనను పంపవచ్చును

**ది సౌత్ ఇండియన్ బ్యాంక్, కాకినాడ**

RTGS Code: SIBL0000126 , అకౌంట్ నెం. 0126053000006977

ఫోన్ పే నెం. 9441754711

కృపావాక్యము మాసపత్రిక కావలసినవారు చందా పంపవలసిన చిరునామా
ఎడిటర్, కృపావాక్యము cell: 9849031095, 9441754711
రవీంద్రనగర్, తూరంగి
కాకినాడ-533016, తూ.గో.జిల్లా, ఆం.ప్ర., ఫోన్: 2342125
Email: kedarisetti_2000@yahoo.com
Website: www.preacherstrainingschool.in

# క్రైస్తవార్త్యము

CHURCH OF CHRIST

Pleading for the Unity of Brotherhood

క్రీస్తుసంఘము. మత్త. 16:18, ఎఫె. 1:22,23, కొల. 1:18,24, రోమా 16:16

సంపుటి 27 | అక్టోబరు 2024 | సంచిక 10


## దేవునిచే నిర్మితమైన వివాహ బంధము

దేవునిచే ఏర్పాటు చేయబడిన వివాహ బంధము లేక దేవుని జ్ఞానానుసారమైన వివాహమును గూర్చి కొంత నేర్చుకొనుట ఎంతైన అవసరము. ఈ లోకములో కాలానుగుణమైన వివాహమునకు ఎన్నో ఆలోచనలు తలంపులమధ్య జరుగును. ఇది మంచి వివాహము కావచ్చు. కాలపరిస్థితుల ప్రభావమునకు లోనైనప్పుడు చెడ్డది కావచ్చు. నీవు మానక చేయు ఏ పనియైనను నీకు నిపుణత్వము ఇచ్చును. Practice makes perfect అనగా నీవు నీ భార్య మీ వివాహములో మంచి ఫలములు ఇవ్వాలని అనుకొన్నచో దేవుని ప్రేమించి దేవుని మార్గములలో నడువుడి.

మీ వివాహ జీవితములో ఎక్కడో, ఏదో విషయమై ఒకరునొకరు అంగీకరించకపోవు సమయములుండుట అరుదు. నీవు ఒక కారును నడిపినప్పుడు దానిని సరియైన మార్గము గుండా పోయినప్పుడు గమ్యమును చేరగలవు. మనము నడుపు కారును అక్కడక్కడ మార్గమును సరిచేయవలసి యుండును అది నెమ్మదిగా, సున్నితముగా చేయుదుము.

వివాహ జీవన విధానములో మనము ఎఫె. 5:33ను జ్ఞాపకము చేసుకొనవలసి యున్నది. "మెట్టుకు మీలో ప్రతి పురుషుడును తననువలె తన భార్యను ప్రేమింపవలెను, భార్యయైతే తన భర్తయందు భయము కలిగియుండునట్లు

చూచుకొనవలెను.'' యిరువురు ఒకరినొకరు గౌరవించుకొనుచు ప్రేమ గలిగియుండవలెను. ఒకరి ప్రేమకు ఒకరు ఆకర్షితులై యుండవలెను. నీ భార్య నిన్ను ప్రేమించుచున్నదని నీవు గ్రహించినప్పుడు ఆమెను నీవు గౌరవించగలవు. అప్పుడు యిరువురు ప్రేమపూర్వకముగా ఒకరిపై ఒకరు ఒదిగియుందురు. ఇది ఒక అద్భుతము.

ప్రతియొక్క వివాహములో సమస్యలు, పోరాటములు ఎందుకు సంభవించుననగా వారిరువురు అయోగ్యమైన వివాహబంధమును ఒప్పుకొన్నారు గాన ప్రభువైన యేసు మనకు బోధించినది ఏమనగా భార్య భర్తలు ఒకరికినొకరు విధేయులై వుండవలెనని వారు దేవునికి విధేయులైనచో దేవునిచే జతపర్చబడినవారు అవిధేయత కలిగియుండరు కదా! ఒకరినొకరు భక్షించుకొన్నయెడల వారి వివాహబంధం శపించబడుతుంది. విచ్ఛిన్నత, అవహేళనము మిగులును. మీ యిరువురుమధ్య దేవుని వాక్యమును పెట్టికొనిన యెడల దేవుడు మీ జీవన విధానమునకు దేవుడు మార్గదర్శకుడై శాంతి సమాధానములు మీ గృహములో నుంచును కదా!

దేవునిపై ఆధారపడినప్పుడు నిస్పృహతో కూడిన వివాహబంధమును సర్వసమృద్ధి గలదానిగా చేయును. "కాబట్టి పురుషుడు తన తండ్రిని తన తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును; వారు ఏక శరీరమైయుందురు'' (ఆది. 2:24). దేవుడే కదా వివాహమును స్థాపించి, ఆ వివాహమునకు హవ్వ, ఆదామే కాక దేవుడు సాక్షిగా వుండెను. నేడు చాలామంది క్రైస్తవ వివాహము దేవుని సాక్షిగా పెట్టి చేసుకొని, వారు విడిపోయినప్పుడు విగ్రహారాధికుడైన న్యాయాధిపతిచేత విడదీయపడుచున్నారు ఇది ఎంత ఘాతకము. "అది ఎందుకని మీరడుగగా, యౌవన కాలమందు నీవు పెండ్లిచేసికొని అన్యాయముగా విసర్జించిన నీ భార్య పక్షమున యెహోవా సాక్షియాయెను, అది నీకు తోటిదై నీవు చేసిన నిబంధనకు పాత్రురాలు గదా, నీ పెండ్లి భార్య గదా?'' (మలాకి 2:14).

వివాహము చేసుకొన్నప్పుడు వారి ఆలోచనలలో ఇకమీదట నా భార్య నా ఒంటరితనము భర్తీ చేసి నన్ను తన హృదయమంతటితో ప్రేమించి నా ప్రతీ అవసరతలో పాలిభాగస్తురాలుగా నుండునని తలంచును. వివాహము అన్నది ఇరువురి ఆశయములలో అట్లు భావించి దేవుని మరతురు. నీ భార్యను గాని, నీ

భర్తను గాని నీవు నిండు హృదయముతో ప్రేమించవలెనన్నా మీరిరువురు దేవునికి లోబడి దేవుని ప్రేమించినచో మీకు నమ్మకమైన జీవితమును దేవుడనుగ్రహించును. భార్యభర్తలు యిరువురు ఒకరి అవసరతలు ఒకరు పూర్తిగా తీర్చగలిగినప్పుడు మీరు దేవుని మరచిపోవుదురు. ఒకవేళ భార్య భర్త యిరువురు సమస్యలలో చిక్కుకొన్నప్పుడు దేవుడు మీ సమస్యలను తీర్చగలడని తెలుసుకొనుడి. ఒక విషయము యిరువురు జ్ఞాపకముంచుకొనుట అవసరము. భార్య భర్తలిరువురు ఒకరి అవసరతలను ఒకరు తీర్చలేనప్పుడు దేవుడు తీర్చగలడు. అసలు విషయము ఏమనగా మీరిపుడు సంభాషించుకొనకపోతే ఒకరి అవసరతలు ఒకరుకు తెలియవు తీర్చుకొనలేరు.

ఎఫె. 5:33 "మెట్టుకు మీలో ప్రతి పురుషుడును తననువలె తన భార్యను ప్రేమింపవలెను, భార్యయైతే తన భర్తయందు భయము కలిగియుండునట్లు చూచుకొనవలెను" ఈ కార్యములో దాగియున్న భావము ఏమనగా స్త్రీ పురుషులకు వేరు వేరు కోర్కెలుండును వాటిని వారు ప్రేమతో గౌరవించుట నేర్చుకొనవలెను. దేవుడిని, ఆయన వాక్యమును నీ హృదయములో నింపుకో అప్పుడు "దేనిని గూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనములచేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి. అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తువలన మీ హృదయములకును మీ తలంపులకును కావలియుండును" (ఫిలి. 4:6-7).

ప్రేమ పనిచేయుట ఎట్లనగా "కాబట్టి మీరు సమాధానమను బంధముచేత ఆత్మ కలిగించు ఐక్యమును కాపాడుకొనుటయందు శ్రద్ధ కలిగినవారై, ప్రేమతో ఒకనినొకడు సహించుచు, మీరు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణ వినయముతోను సాత్వికముతోను నడుచుకొనవలెనని, ప్రభువునుబట్టి ఖైదీనైన నేను మిమ్మును బతిమాలుకొనుచున్నాను" (ఎఫె. 4:1-3). వివాహము అనునది ఒక నిబంధనతో కూడిన ఒడంబడిక కాబట్టి నీ భార్యను గాని, నీ భర్తను గాని, నీవు నీ జీవితాంతం ఎలాగు ప్రేమించగలవో అది నీ వివాహపు దినమున నిర్ణయించలేవు గదా! యేసు యిలాగున చెప్పియున్నాడు ప్రేమ అనునది ఒక భావన (Feeling) కాదు గాని ప్రేమ అనునది ఒక ఎంపిక (choice) ప్రభువారు చెప్పినది ఏమనగా యోహా. 15:12-13 "నేను మిమ్మును ప్రేమించినప్రకారము,

మీరొకనినొకడు ప్రేమించవలెననుటయే నా ఆజ్ఞ. తన స్నేహితులకొరకు తన ప్రాణము పెట్టువానికంటె ఎక్కువైన ప్రేమగలవాడెవడును లేడు" ప్రభువారు సిలువను అధిరోహించుచున్నప్పుడు ఆయన ఆ సిలువ మరణమును భావించలేదుగాని ఆ సిలువను మరణమును అనుభవించినాడు. మనము మన పాపముల నిమిత్తము సిలువను అధిరోహించలేము గాని యేసు మనలను ప్రేమించెను గాన ఆయన ఆ మార్గమును ఎంచుకొనెను.

నీవు నీ భాగస్వామిని ప్రేమించుట కష్టమనుకొన్నయెడల, నీవు అవివాహితుడుగా వుండుట మేలను తలంచెదవు. అయితే నీవు అవివాహితుడుగా వున్నప్పుడు వివాహము చేసుకొన్న యెడల ఎంత బాగుండునని తలంచెదవు. వాస్తవానికి సత్యమేమిటంటే నీ వివాహ జీవితము ఎన్నో సవాళ్ళలను ఎదుర్కొనవలసివచ్చును కాని నీవు ఒక క్రైస్తవుడుగా దేవుడు తన సువార్తతో ఏ విధముగా ప్రేమించి పిలచినాడో ఆయన ప్రేమను గుర్తించుము. నీకు కలుగు ప్రతీ కష్టమునుండి క్రీస్తును ప్రేమించినచో క్రీస్తునందు నీ వైవాహిక జీవితము ఎంతో నీవు క్రీస్తువలె ఎదుగుచూ అన్ని విషయములలో నమ్మకమైనవాడవుగా నుందువు.

హెబ్రీ **18:20-21** "గొఱ్ఱెల గొప్ప కాపరియైన యేసు అను మన ప్రభువును నిత్యమైన నిబంధన సంబంధమగు రక్తమునుబట్టి మృతులలోనుండి లేపిన సమాధానకర్తయగు దేవుడు, యేసుక్రీస్తుద్వారా తన దృష్టికి అనుకూలమైనదానిని మనలో జరిగించుచు, ప్రతి మంచి విషయములోను తన చిత్తప్రకారము చేయుటకు మిమ్మును సిద్ధపరచును గాక. యేసుక్రీస్తుకు యుగయుగములకు మహిమ కలుగును గాక ఆమెన్" నీవు గ్రహించనిదానియందు నీవు విశ్వాసముంచలేవు. ఎందుకనగా విశ్వాసమనునది జ్ఞానముపై ఆధారపడి వుండును. యేసుయొక్క పునరుత్థాన శక్తిని నీవు గుర్తించలేవు, క్రీస్తు అర్పణ మరియు రక్తము నీకును దేవునికి మధ్య సమాధానము తెచ్చినది. నీ పాపములను కడుగుటయే గాక నీకు పరలోక ప్రాప్తిని కలుగజేయుచున్నది.

వివాహమనునది జన్మకు ఒక్కసారే గనుక దానిని పవిత్రముగా, పరిశుద్ధముగా దేవుని వాక్యానుసారము జరుగుటననునది ముఖ్యము. వివాహములో జతచేయబడుచున్న వారు ముఖ్యముగా క్రైస్తవులు దేవునిచేత జతచేయబడుదురు. "అది ఎందుకని మీరడుగగా, యౌవన కాలమందు నీవు పెండ్లిచేసికొని

అన్యాయముగా విసర్జించిన నీ భార్య పక్షమున యెహోవా సాక్షియాయెను, అది నీకు తోటిదై నీవు చేసిన నిబంధనకు పాత్రురాలు గదా, నీ పెండ్లి భార్య గదా" (మలాకీ **2:14).** "ఆయన- సృజించిన వాడు ఆదినుండి వారిని పురుషునిగాను స్త్రీనిగాను సృజించెననియు ఇందు నిమిత్తము పురుషుడు తలిదండ్రులను విడిచి తన భార్యను హత్తుకొనును, వారిద్దరును ఏకశరీరముగా ఉందురని చెప్పెననియు మీరు చదువలేదా? కాబట్టి వారికను ఇద్దరుకాక ఏకశరీరముగా ఉన్నారు గనుక దేవుడు జతపరచినవారిని మనుష్యుడు వేరుపరచకూడదని చెప్పెను" **(మత్త. 19:4-6).** ~~ఈ~~ వచనములు తిరిగి ఏదేనులో జరిగిన ఆది వివాహము బలపర్చుచున్నది, అయితే క్రీస్తునందు వివాహము యిరువురు ఒకే ఒక ఆత్మతో నింపబడి, ఏకస్తులుగా నుండుటకు అనగా ఏకశరీరముగా నుండుటకు, అప్పుడు వారు పరిశుద్ధ స్థితిలో పిల్లలను కనుట లేనియెడల వారి పిల్లలు అపవిత్రులగునని పౌలు **1 కొరి. 7:14** "అవిశ్వాసియైన భర్త భార్యనుబట్టి పరిశుద్ధపరచబడును; అవిశ్వాసురాలైన భార్య విశ్వాసియైన భర్తనుబట్టి పరిశుద్ధపరచబడును. లేనియెడల మీ పిల్లలు అపవిత్రులై యుందురు, ఇప్పుడైతే వారు పవిత్రులు." ఎందుకనగా వివాహము అన్ని విషయములో ఘనమైనది, అయితే వివాహము దేవునియందు మహిమపర్చబడవలెనన్నా దానికి గల విలువలన్నిటితో జరుగవలెను. పరిశుద్ధ వివాహమునకు రంగు, రుచి, వాసన వుండవు అనగా కులము, గోత్రము, వంశావళి వుండవు. కాబట్టి దైవికమైన వివాహము, కుటుంబము కలిగియుండాలంటే దేవుని గూర్చిన జ్ఞానము అవసరము.

***

## సరియైనవాటిని కలిగియుండు

ఓ. శ్రీధరరావు, M.A.,
PT School 9154927278

<u>మూలవాక్యము:</u> అపొ.కా. 8:21

<u>పరిచయము:</u> ప్రభువునందు ప్రియులైన కృపావాక్యము పాఠకులందరికి ప్రభువైన యేసుక్రీస్తు నామమున వందనములు. దేవుని మహాకృపనుబట్టి అందరు బాగున్నారని తలంచుచున్నాము. పి.టి.స్కూల్ ద్వారా సహోదర్లు కె.జి.సార్ ఆధ్వర్యములో ఇంత మంచి పత్రిక నడుపబడుతున్నందులకు దేవాది దేవునికి వందనములు.

ఈ నెల ప్రసంగ అంశము "సరియైన వాటిని కలిగియుండు" ఇది మన అందరకు పరిచయము అయిన విషయమే చాలా భౌతికమైన విషయాలలో సరియైన వాటిని కలిగియుంటాము గాని ఆత్మసంబంధమైన విషయములలో సరియైన వాటిని కలిగియుండము. అయితే భౌతికమైన విషయములకంటే ఆత్మసంబంధమైనవే ముఖ్యము. ఎందుకనగా నిరంతరము ఉండేవి, శాశ్వతమైనవి కనుక.

1) <u>సరియైన స్థలము ఎన్నుకోవాలి:</u> (ఆది. 13:10-11. 18:24)లో లోతు నివసించిన స్థలము సరియైనదిగా లేదు. అతడు భయంకరమైన ప్రజలమధ్య జీవించినట్లు చూడగలము కనుక ఆ పట్టణము అగ్ని గంధకములతో కాల్చివేయబడెను. నేడు మనము ఉంటున్న స్థలము, సమాజము, సరియైనదా కాదా చూచుకొనవలెను. "సరియైన స్థలము మనకు ప్రభువు స్థాపించిన సంఘమే" (మత్త. 13:1-9, 16:18).

2) <u>సరియైన మార్గమును ఎన్నుకోవాలి:</u> లోకములో అనేక మార్గములు ఉన్నవి అవన్నియు సరియైనవి కావు నిత్యనాశనమునకు నడుపును ఒకని యెదుట సరియైనదిగా కనబడు మార్గము కలదు తుదకు మరణమునకు దారి తీయును (సామె. 14:12). యేసుక్రీస్తే సరియైన మార్గము ఆయనను కలిగియుండుము. ఇది పురాతనమైన మార్గము, మేలు కలిగే మార్గము (యిర్మి. 10:23).

3) <u>సరియైన సంఘమును కలిగియుండు:</u> ఇహలోకములో అనేక సంఘములున్నవి అవన్నియు ప్రవచనాత్మకముగా కాక మనుష్యుని ఇచ్ఛ ప్రకారము నిర్మించబడినవి. అయితే క్రీస్తుప్రభువు స్థాపించిన సంఘమే సరియైనది (మత్త. 16:18, అపొ.కా. 20:28) ఆ సంఘమునే కలిగియుండు తప్పకుండా నిత్యజీవము పొందుదువు.

4) <u>సరియైన వాక్యము కలిగియుండు</u>: దేవుని వాక్యము సరియైనది దానితో ఏదియు కలుపరాదు దానినుండి ఏదియు తీసివేయరాదు (ప్రక. 22:18-19). "సత్యమైన వాక్యమును ప్రకటించాలి" (యోహా. 17:17). అసత్య వాక్యమును నీయొద్ద చేరనియ్యకు సత్యము నిన్ను స్వతంత్రునిగా చేయును.

5) <u>సరియైన బోధ లేదా ఉపదేశము కలిగియుండు</u>: 1 తిమో. 6:3-4 వంచనతోను, కుయుక్తితోను, కల్పనా కధలతోను నిండియున్న బోధను, ఉపదేశమును అంగీకరింపక ఖచ్చితమైన, స్వచ్ఛమైన మలినములేని బోధను అంగీకరించుము అట్టి బోధ నీకు మేలు చేయును (1 తిమో. 6:11-12) నిన్ను నీవు రక్షించుకొందువు.

6) <u>సరియైన బాప్తిస్మము పొందుకొనుము</u>: (మత్త. 28:19-20, అపొ.కా. 2:38) వాక్యానుసారమైన సరియైన బాప్తిస్మము పాపక్షమాపణ కొరకు చాలా అవసరమై యున్నది. నీటిలో బాప్తిస్మము పొందకుండ పాపక్షమాపణ జరగదు. కనుక బాప్తిస్మము తప్పనిసరి అయితే లోకములో మానవ కల్పిత బాప్తిస్మములు అనేకము కలవు. అవి వాక్యమునకు విరుద్ధము అలాంటి వాటిని బైబిలు ఖండించుచున్నది. ఉదా: చిలకరింపు, కుమ్మరింపు, శిశువు బాప్తిస్మము మొదలగునవి.

7) <u>సరియైన ఆరాధన దేవునికి జరిపించు</u>: దేవుడు ఆత్మయై యున్నాడు (యోహా. 4:24) మనుష్యులు కల్పించిన పద్ధతులతో దేవునిని ఆరాధించవద్దు (మత్త. 15:9). వ్యర్థ ఆరాధన, తెలియబడని ఆరాధన, అసత్య ఆరాధనలు దేవునిచే ఆజ్ఞాపించబడలేదు. అపొస్తలుల బోధ ప్రకారము క్రీస్తుచే ఆజ్ఞాపించబడిన ఆరాధన ఆదిమ క్రైస్తవులు చేసిన ఆరాధన (అపొ.కా. 2:42) దేవునికి అంగీకారమైనది అట్టివాటినే దేవుడు కోరుచున్నాడు.

8) <u>సరియైన హృదయము కలిగియుండు</u>: హృదయము అన్నింటికంటే మోసకరమైనది. దానిని గ్రహింపగలవాడు ఎవడును లేడు (యిర్మీ. 17:9). సరియైన హృదయము కలిగినవారు దేవుని వాక్యమును ఫలింపచేసుకొనగలరు. దేవుని యెదుట సరియైన హృదయము కలిగియుండవలసిన అవసరము ఉన్నది. హృదయము సరియైనది కాకపోయిన యెడల దేవుని ఉగ్రతకు పాత్రులము అగుదుము (అపొ.కా. 8:21, కీ. 17:10, 22:26, లూకా 12:34, 16:34).

9) **సరియైన సువార్త ప్రకటించు:** (మత్త. 28:19-20, మార్కు 16:15-16) భిన్నమైన సువార్తను ప్రకటించవద్దు (గల. 1:6-8) కల్పితములు కలిపి చెరిపెడి బోధలు ప్రకటింపవద్దు దేవుడు దహించు అగ్నియై యున్నాడు (హెబ్రీ 12:29). ప్రీతికరమైన సేవ చెయ్యాలి అసత్యమును బోధింపవద్దు నిత్యజీవమునకు పాత్రులు అగునట్లు చేయు బోధలే బోధించాలి.

కావున ప్రియ సహోదరుడా సహోదరి నీవు వేటిని కలిగియున్నావు అధికారమా, ధనమా, బలమా, పేరు ప్రఖ్యాతలా, గొప్ప ఆస్తిపాస్తులా, అవన్నియు అవసరమే కాని ఇవి అన్నియు భౌతిక సంబంధములు అయినవి. అయితే ఇక్కడ తెలుపబడినవి వ్రాయబడినవి ఆత్మసంబంధము అయినవి వీటిని బట్టియే నీవు మంచివాడిగా, ధన్యుడుగా, నీతిమంతుడుగా, యదార్థవంతుడుగా దేవునిచే ఎంచబడుదువు కనుక ఒక్కసారి పరీక్షించుకొని వీటిని పొందుకొని యుండుటకు "సరియైన వాటిని కలిగియుండుటకు" ప్రయాసపడుము దేవుడు అట్టి కృపాభాగ్యము మనకు అందరికి అనుగ్రహించును గాక, ఆమెన్. అందరికి వందనములు.

**విన్నపము:-** విజయవాడలో వరదలచేత మునిగిపోయినవారికి, ఇబ్బందులు ఎదుర్కొనవారికి మా హృదయపూర్వకమైన సానుభూతిని తెలియజేయుచున్నాము సాధ్యమైనంత త్వరగా అందరు కోలుకోవాలని దేవుని కోరి ప్రార్థించుచున్నాము.

***


## ఉచిత బైబిల్ ట్రైనింగ్

**పి.టి.స్కూలునందు పురుషులకు, స్త్రీలకు**
**అడ్మిషన్స్ ఈ దిగువ కోర్సులకు జరుగుచున్నవి**

1) 3 సం॥ల B.B.S. or B.D.
2) 2 సం॥ల B.Th.
3) 2 సం॥ల నెలకు 5 రోజుల పాఠశాల B.Th.
4) దూర విద్య B.Th.

**ఒరిజినల్ టి.సి. లేదా మార్క్ లిస్ట్ గాని తప్పనిసరిగా తీసుకొనిరావలెను**

సెల్: 9849031095, 9441754711

## నీ చూపును అదుపులో ఉంచుకొనుచున్నావా?

పి. చంద్రశేఖర్, M.A., B.D.
PT School 9666526240

ప్రియమైన కృపావాక్యము చదువరులకు నా హృదయపూర్వక వందనములు. మన కంటిచూపును గూర్చి కొన్ని విషయములను తెలుసుకుందాము. "నా సహోదరీ, ప్రాణేశ్వరీ, నీవు నా హృదయమును వశపరచుకొంటివి, ఒక చూపుతో నా హృదయమును వశపరచుకొంటివి" (పరమ. 4:9).

ఈ వచనములోని చూపు అను మాటను గూర్చి మనము ఆలోచించుదాము. "సర్వేంద్రియానం నయనం ప్రధానము" అను లోకోక్తి కలదు. మానవునికి గల పంచేంద్రియాలలో (కన్ను, ముక్కు, చెవి, నోరు, చర్మము) వీటిలో నయనం అనగా కన్ను లేక నేత్రము మిక్కిలి ప్రాముఖ్యమైనది. కన్ను అన్నింటిలో మిగుల విలువగలది. కన్ను మానవదేహమునకు దీపము వంటిది. "దేహమునకు దీపము కన్నే గనుక నీ కన్ను తేటగా ఉండిన యెడల నీ దేహమంతయు వెలుగుమయమై యుండును. నీ కన్ను చెడినదైతే నీ దేహమంతయు చీకటిమయమై యుండును" (మత్త. 6:22-23, లూకా 11:34-36). కంటిచూపు ఎంత విలువగలదియైనను దాని ద్వారానే అనేక శోధనలు కలుగును. కావున అట్టి శోధనలకు మన చూపు సాధనమైనట్లు ఎంచబడును. బైబిలు గ్రంథములో వివిధ రకములైన చూపులను గూర్చి వివరించబడినది. మనము వాక్యపు వెలుగులో వాటిని గూర్చి వివరించుకొందము.

**1. విషపు చూపు:-** యెష్షయి కుమారుడైన దావీదు గాతువాడైన గొల్యాతు అను శూరుడొకడు ఫిలిష్తీయుల దండులో నుండి రాగా అతనితో యుద్ధము చేయుటకు దావీదు సిద్ధపడెను. అతడు ఆరుమూళ్ల జేనెడు ఎత్తు మనిషి. "దావీదు తన సంచిలో చెయ్యివేసి అందులో నుండి రాయి ఒకటి తీసి వడిసెలతో విసరి ఆ ఫిలిష్తీయుని నుదుట కొట్టెను; ఆ రాయి గొల్యాతు నుదురు చొచ్చినందున వాడు నేలను బోర్లపడెను. దావీదు ఫిలిష్తీయుని కంటె బలాఢ్యుడై ఖడ్గము లేకయే వడిసెలతోను రాతితోను ఆ ఫిలిష్తీయుని కొట్టి చంపెను (1 సమూ. 17:45-51).

దావీదు ఫిలిష్తీయుని హతము చేసి తిరిగి వచ్చినప్పుడు స్త్రీలు ఇశ్రాయేలీయుల ఊళ్లన్నిటిలో నుండి తంబురలతోను సంభ్రమముతోను వాద్యములతోను పాడుచు

నాట్యమాడుచు రాజైన సౌలును ఎదుర్కొనుటకై వచ్చిరి. ఆ స్త్రీలు గానప్రతిగానములు చేయుచు వాయించుచు సౌలు వేలకొలదియు దావీదు పదివేల కొలదియు (శత్రువులను) హతము చేసిరనిరి ఆ మాటలు సౌలునకు ఇంపుగా ఉండనందున అతడు బహుకోపము తెచ్చుకొని .......... "కాబట్టి నాటనుండి సౌలు దావీదుమీద విషపుచూపు నిలిపెను" (1 సమూ. 18:6-9). బైబిల్‌నందు "దేవుని చిత్తానుసారమైన మనస్సు గలవాడని" పిలువబడిన వ్యక్తి దావీదు ఒక్కడే. దేవుడైన యెహోవా నేను యెష్షయి కుమారుడగు దావీదును కనుగొంటిని, అతడు నా యిష్టానుసారుడైన మనుష్యుడు, అతడు నా ఉద్దేశములన్నియు నెరవేర్చునని చెప్పి అతనిని గూర్చి సాక్ష్యమిచ్చెను (అపొ.కా. 13:22వ). అట్టి యౌవ్వనుని రాజైన సౌలు ప్రోత్సహించుటకు బదులు అతనిపై విషపుచూపు చూచి అనేకమార్లు దావీదును చంపదలంచెను. చివరకు సౌలు తనను తానే చంపుకొనెను (1 సమూ. 31:4). విషపుచూపు అనగా అసూయ, ద్వేషముతో కూడినది. ఇట్టి చూపు మంచిది కాదు.

**2. <u>అసూయ చూపు</u>:-** యోసేపు ఇశ్రాయేలు వృద్ధాప్యమందు పుట్టిన కుమారుడు గనుక తన కుమారులందరికంటె ఎక్కువగా ప్రేమించి అతని కొరకు విచిత్రమైన నిలువుటంగీ కుట్టించెను. అతని సహోదరులు తమ తండ్రి అతనిని తమ అందరికంటె ఎక్కువగా ప్రేమించుట చూచినప్పుడు వారు అతనిమీద పగపట్టిరి (ఆది. 37:3-4). ఈ అసూయ చూపు లేక మత్సరమువలన అతనిని చంపవలెనను కోరిక వారికి కలిగెను. యోసేపును వారు నీళ్లులేని గుంటలో పడద్రోసిరి. తదుపరి ఇష్మాయేలీయులకు 20 తులముల వెండికి అమ్మివేసిరి (ఆది. 37:24-28). మత్సరము, అసూయ (Envy) మానవునిలో ఇది సర్వసాధారణమగు పాపము. కయీను ఈ మత్సరమువలనే హేబేలును చంపెను (ఆది 4:5). యూదులు అసూయగ్రస్తులై క్రీస్తును సిలువ వేసిరి (మత్త. 27:18, మార్కు 15:10). ప్రధాన యాజకులు అసూయచేత యేసును అప్పగించిరి. మత్సరపడువానికి మనస్సు నెమ్మది ఉండదు. అది అతని ఆరోగ్యమును చెడగొట్టి ఎముకలను కుళ్ళుజేయునని జ్ఞానియైన సొలొమోను చెప్పెను (సామె. 14:30). "సాత్వికమైన మనస్సు శరీరమునకు జీవము మత్సరము ఎముకలకు కుళ్లు" ప్రేమ అను గుణము గలవారు మత్సరమెట్టిదో ఎరుగరు. ప్రేమ మత్సరపడదు (1 కొరి. 13:4). ప్రేమ శాశ్వత కాలముండును.

మత్సరము/అసూయ శరీర కార్యములలో నొకటియై యున్నది (గల. 5:19-21). ప్రియమైన మిత్రులారా అసూయ చూపు లేకుండా చూచుకొనుడి.

**3. వెనుక చూపు:-** సొదొమ గొమొఱ్ఱాల పాపము దేవుని దృష్టిలో బహుఘోరమైనదిగా యున్నందున దేవుడు వాటిని నాశనము చేయనిశ్చయించెను. ఆ నాశనము నుండి లోతు కుటుంబమును రక్షించుట కొరకై యిద్దరు దేవదూతలను దేవుడు పంపెను. ఆ దేవదూతలు లోతును త్వరపెట్టి వారు నశించిపోకుండ ఉండుటకు నీ భార్యను, నీ ఇద్దరు కుమార్తెలను తీసికొని రమ్మని చెప్పిరి. ఆ దూతలు లోతు చేతిని, అతని భార్య చేతిని, అతని ఇద్దరు కుమార్తెల చేతులను పట్టుకొని వెలుపలికి తీసికొనివచ్చి ఆ ఊరి బయట నుంచిరి. వారు ఊరి బయటకు వచ్చిన తరువాత ఆయన నీ ప్రాణమును దక్కించుకొనునట్లు పారిపొమ్ము నీ వెనుకకు చూడకుము అని ఆయన చెప్పిన తరువాత, లోతు భార్య వెనుక నుండి తిరిగి చూచి ఉప్పుస్తంభమాయెను (ఆది. 19:15-17,26). లోతును అతని ఇద్దరు కుమార్తెలును దేవుని ఆజ్ఞలకు విధేయులగుటచే అగ్నిగంధకముల నుండి తప్పించబడిరి. లోతు భార్య వెనుకకు తిరుగుటవలన ఉప్పుస్తంభమాయెను. ప్రియమిత్రమా నీవు క్రైస్తవ జీవితమును ప్రారంభించిన తరువాత వెనుక తట్టు తిరిగి చూడవద్దు. "యేసు-నాగటిమీద చెయ్యి పెట్టి వెనుక తట్టు చూచువాడెవడును దేవుని రాజ్యమునకు పాత్రుడు కాడని వానితో చెప్పెను (లూకా 9:62, ఫిలి. 3:13, 2 పేతు. 2:20-22). దేమా యిహలోకమును స్నేహించి పౌలును విడిచి థెస్సలోనికకు వెళ్లెను (2 తిమో. 4:10).

**4. మోహపు చూపు:-** వ్యభిచారము చేయవద్దని చెప్పబడిన మాట మీరు విన్నారు గదా! నేను మీతో చెప్పునదేమనగా-ఒక స్త్రీని మోహపు చూపుతో చూచు ప్రతివాడు అప్పుడే తన హృదయమందు ఆమెతో వ్యభిచారము చేసినవాడగును (మత్త. 5:27-28). సమ్సోను గాజాకు వెళ్లి వేశ్యనొకతెను చూచి (మోహపు చూపు చూచెను) ఆమెయొద్ద చేరెను (న్యాయా. 16:1). పిమ్మట అతడు శోరేకు లోయలోనున్న దెలీలా అను స్త్రీని మోహించెను (న్యాయా. 16:4, 16:19-23). సమ్సోను దెలీలా తొడమీద పడుకొని నిద్రపోయి తన శక్తినంతా కోల్పోయెను, నిద్ర నుండి తిరిగి లేచిన తరువాత యెహోవా తనను ఎడబాసెనని అతనికి తెలియలేదు. అప్పుడు ఫిలిష్తీయులు అతనిని పట్టుకొని అతని కన్నులను ఊడదీసి గాజాకు తీసికొని వచ్చి యిత్తడి సంకెళ్లచేత అతనిని

బంధించిరి (న్యాయా. 16:20-22). "మీరు పరిశుద్ధులగుటయే, అనగా మీరు జారత్వమునకు దూరముగా ఉండుటయే దేవుని చిత్తము. మీలో ప్రతివాడును, దేవుని ఎరుగని అన్యజనులవలె కామాభిలాషయందు కొనసాగకూడదని పౌలు మోహపు చూపును గూర్చి ఖండించెను (1 థెస్స. 4:4-5). "జారత్వము జరిగించువాడు కేవలము బుద్ధిశూన్యుడు ఆ కార్యము చేయువాడు స్వనాశనమును కోరువాడే" (సామె.6:26-32).

**5. <u>ఎదురు చూపు</u>:-** భూదిగంతముల నివాసులారా, నావైపు చూచి రక్షణ పొందుడి దేవుడను నేనే మరి ఏ దేవుడును లేడు (యెష. 45:22). యెహోవా కొరకు ఎదురుచూచువారు నూతన బలము పొందుదురు వారు పక్షిరాజులవలె రెక్కలు చాపి పైకి ఎగురుదురు అలయక పరుగెత్తుదురు సొమ్మసిల్లక నడిచిపోవుదురు (యెష. 40:31). ప్రియమైన పాఠకులారా నిలువరమైన పట్టణము మనకిక్కడలేదు గాని ఉండబోవుచున్నదానికోసము ఎదురుచూచుచున్నాము (హెబ్రీ 13:14, హెబ్రీ 11:10, 2 పేతు. 3:11-12). దేవుడు మన కొరకు సిద్ధపరచిన శ్రేష్టమైన దేశము కొరకు ఎదురుచూచు పవిత్రతతోను, భక్తితోను జీవించెదము గాక! దేవుడు మిమ్మును మీ కుటుంబములను దీవించును గాక! మీ అందరికి నా వందనములు.

***


**<u>ఉచిత బైబిల్ కరస్పాండెన్స్ కోర్స్ (౩౦ పాఠములు)</u>**

**తెలుగు & ఇంగ్లీషు**

మొత్తము పాఠములు ఒకేసారి పంపబడును (రిజిష్టర్డ్ పోస్టులో)

పాఠములు పూర్తిచేసినవారికి సర్టిఫికెట్ పంపబడును

**<u>ఉచిత పరిశుద్ధాత్ముని కోర్సు (10 పాఠములు)</u>**

**తెలుగు & ఇంగ్లీషు**

S.M.S.ద్వారాగాని, వాట్సప్ ద్వారా గాని

మీ చిరునామా పంపించిన యెడల కోర్సు పంపించబడును.

సెల్ : 9849031095, 9441754711

కె. సంధ్యారాణి, B.A.
పి.టి.స్కూల్

కృపావాక్యము చదువరులకు నా హృదయపూర్వక వందనములు. యౌవ్వనస్తులను గూర్చి ఈ నెల సంచికలో మనం నేర్చుకుందాము.

యౌవ్వన జీవితం చాలా శ్రేష్టమైనది అయినప్పటికి చాలా ప్రమాదకరమైనది కూడా, యౌవ్వనంలో వున్న అమ్మాయిలు, అబ్బాయిలు వారి శరీర కోర్కెలను నెరవేర్చుకొనుటకే చూతురు కానీ పెద్దవారు చెప్పినప్పటికిని వారి తలంపులు, ఆలోచనలు మారవు, మార్చుకొనుటకు ఇష్టపడరు. వారు ఏమి చేయాలనుకున్నా, ఎక్కడికి వెళ్లాలనుకున్నా వారికిష్టమొచ్చినట్లు చేస్తారు, వారి నడతను సరిచేసుకొనుటకు ఇష్టపడరు.

యౌవనస్థులు దేనిచేత తమ నడత శుద్ధిపరచుకొందురు? నీ వాక్యమునుబట్టి దానిని జాగ్రత్తగా చూచుకొనుట చేతనే గదా? (కీ. 119:9).

ప్రతి యౌవ్వనుడు, యౌవ్వనురాలు ఈ వాక్యమును హృదయములో ఎప్పుడు జ్ఞాపకం చేసుకోవాలి ఎందుకంటే వారు పాపం చేయకుండా ఆపే శక్తి కేవలం దేవుని వాక్యమునకు మాత్రమే వుంది. దానిని వారు హృదయములో పెట్టుకొన్నప్పుడు వారు పాపం చేయలేరు.

నేటి నవీన తరంలో యౌవ్వనస్తులు ఎంతగా చెడిపోతున్నారంటే చెప్పనవసరం లేదు. వివాహమునకు ముందుగానే బాయ్‌ఫ్రెండ్స్, లేక గర్ల్‌ఫ్రెండ్స్‌తో తిరిగి చేయరాని దుష్కార్యములు చేసి, చివరికి వారిని కాక వేరొకరిని వివాహం చేసుకొనువారు నేటి తరంలో కోకొల్లలు అనే చెప్పాలి.

ఇందులకు గల కారణములు అనేకమున్నను ప్రాముఖ్యముగా తల్లిదండ్రుల పాత్ర వుంటుంది. విచ్చలవిడిగా వారికి డబ్బులు ఇచ్చుట, స్వేచ్ఛ అనే పేరుతో అమ్మాయిలకు వారికి నచ్చిన బట్టలు అనగా అసభ్యకరమైనటువంటి వస్త్రాలు కొనిచ్చి, వారెక్కడికి వెళ్లుచున్నారు, ఏమి చేస్తున్నారు, సెల్‌ఫోన్‌లో ఎవరితో ఎక్కువసేపు గడుపుచున్నారు అనేటువంటి కనీస బాధ్యతను కూడా వీరు తీసుకొనలేకపోవుటచేత.

ఒకప్పుడు ఆడపిల్లల తల్లులు వారిని ఇష్టమొచ్చిన బట్టలు వేసుకోనిచ్చేవారు కారు, వయస్సు వచ్చిన ఆడపిల్లలనైతే అసలు ఒంటిమీద చున్నీ లేకుండగా

బయటకు పంపించేవారే కాదు, కారణం పరపురుషుల కళ్లు వారిమీద పడకుండగా ఒక తల్లిగా తను తన బిడ్డపట్ల తీసుకోవల్సిన జాగ్రత్తలు అన్నికూడా తీసుకొనేవారు. ఇప్పుడు తల్లే వేసుకోవటం లేదు చున్నీ ఇంక పిల్లకు ఏమి నేర్పిస్తారు.

యౌవ్వనులందరు కూడా యోసేపును మాదిరిగా తీసుకోవాలి కారణం ఏమనగా మంచి యౌవ్వనంలో ఉన్న యోసేపు పాపం నుంచి తప్పించుకొన్నాడు కానీ దానికి బానిసైపోలేదు. కారణమేమనగా అతనికి దేవుని భయము వున్నది.

యోసేపు రూపవంతుడును సుందరుడునై యుండెను. అటుతరువాత అతని యజమానుని భార్య యోసేపుమీద కన్నువేసి - తనతో శయనించుమని చెప్పెను అయితే అతడు ఒప్పక - నా యజమానుడు తనకు కలిగినదంతయు నా చేతికప్పగించెనుగదా, నా వశమున తన యింటిలో ఏమి ఉన్నదో అతడెరుగడు;ఈ యింటిలో నాకంటె పైవాడు ఎవడును లేడు. నీవు అతని భార్యవైనందున నిన్ను తప్ప మరి దేనిని నా కప్పగింపక యుండలేదు. కాబట్టి నేనెట్లు ఇంత ఘోరమైన దుష్కార్యము చేసి దేవునికి విరోధముగా పాపము కట్టుకొందునని తన యజమానుని భార్యతో అనెను (ఆది 39:6-9).

ప్రియులారా ఇచ్చట యోసేపును గమనించినప్పుడు ఎంత దేవుని జ్ఞానము కలిగియున్నాడో, దేవుని కొరకు నీతిగా బ్రతకాలని ఉద్దేశించియున్న వ్యక్తి అని మనకు అర్థమవుతుంది. కనుక యౌవ్వనులుగా వున్నటువంటివారందరు దేవుని వాక్యమును, గైకొని దానిని హృదయములో భద్రపరచుకొన్నప్పుడు దేవుడు యోసేపును దీవించినట్లుగానే దీవిస్తాడు, ఆ విశ్వాసము మనకు వుండాలి.

దేవుని మూలముగా పుట్టిన ప్రతివానిలో ఆయన బీజము నిలుచును గనుక వాడు పాపముచేయడు;వాడు దేవుని మూలముగా పుట్టినవాడు గనుక పాపము చేయజాలడు. దీనిని బట్టి దేవుని పిల్లలెవరో అపవాది పిల్లలెవరో తేటపడును. నీతిని జరిగించని ప్రతివాడును, తన సహోదరుని ప్రేమింపని ప్రతివాడును దేవుని సంబంధులు కారు (1 యోహాను 3:9,10).

మనము దేవుని మూలముగా పుట్టినవారమైతే నీతిని జరిగిస్తామని, పాపము చేయమని యోహానుగారు చెప్పియున్నారు కనుక మన యౌవ్వన జీవితాన్ని దేవుని కొరకు వినియోగించి, ఆయన పనిని బలముగా చేసినప్పుడు దేవుడు మనయందు సంతోషిస్తాడని గుర్తెరిగి ముందుకుసాగుదాం.

# పరిశుద్ధాత్మతో ప్రార్ధన

**మూలవాక్యము:**

ప్రియులారా, మీరు విశ్వసించు అతిపరిశుద్ధమైనదానిమీద మిమ్మును మీరు కట్టుకొనుచు, పరిశుద్ధాత్మలో ప్రార్థన చేయుచు, నిత్యజీవార్థమైన మన ప్రభువగు యేసుక్రీస్తు కనికరముకొరకు కనిపెట్టుచు, దేవుని ప్రేమలో నిలుచునట్లు కాచుకొని యుండుడి. యూదా 20,21

**ముఖ్యఉద్దేశ్యము:**

ప్రార్ధన అనునది నిత్యకృత్యములలో అతిముఖ్యమైనది దీనికి అనుదిన కృషి, పరిశుద్ధత, అనుదిన జీవితపరిశీలన అవసరము నీతిని ఎరిగి జరిగించువాడు కావలెను. 1 థెస్స. 5:17

**ఉపోద్ఘాతము:**

1) దేవుని యందు విశ్వాసము భయము భక్తి కలిగి వుండుట అవసరము.

2) యెడతెగక ప్రార్ధన చేయుడి. 1 థెస్స. 5:17

ఎ) కృతజ్ఞతా స్తుతులు చెల్లించుడి. 1 థెస్స. 5:18

1) పొందిన మేలుకు కృతజ్ఞతలు. హెబ్రీ 13:15

2) కృతజ్ఞత అనగా ఇచ్చుట. యిర్మి. 33:11

బి) దేనినిగూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్ధన విజ్ఞాపనములచేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి. ఫిలి. 4:6.

సి) ప్రార్ధనయందు నిలుకడగా ఉండి కృతజ్ఞతగలవారై దానియందు మెలకువగా ఉండుడి. కొల. 4:2.

3) ప్రార్ధన ధూపమువలెను, నేను చేతులెత్తుట సాయంకాల నైవేద్యమువలెను నీ దృష్టికి అంగీకారమగును గాక! (కీ. 141:2)

ఎ) పరిశుద్ధుల ప్రార్ధనలతో దేవదూతలు సుగంధ ద్రవ్యములు కలుపుదురు. ప్రక. 8:3.

బి) పరిశుద్ధుల ప్రార్ధనలు ద్రవ్యములతో నిండిన సువర్ణ పాత్రలు. ప్రక. 5:8

సి) ప్రార్ధనలో పరిశుద్ధాత్ముని సహాయము. రోమా 8:26,27

డి) అన్ని సమయములలో ఆత్మతో ప్రార్ధన. ఎఫె. 6:18

**చర్చనీయాంశము:**

I. ఆత్మతో ప్రార్ధించినప్పుడే ఆత్మతో ఆరాధించగలము. ఫిలి. 3:3, 1 కొరి. 14:15, 14:14, యోహా. 4:24

II. ఆత్మతో ప్రార్ధించుట. యూదా 20

ఎ) వ్యర్ధమైన మాటలతో కాక. మత్త. 6:7

బి) భాషలతో ప్రార్ధించువాడు మనుష్యులతో కాక, దేవునితో మాట్లాడుచున్నాడు. 1 కొరి. 14:2

సి) ప్రతి ప్రార్ధనలో విజ్ఞాపనము జతచేయుట అవసరము. ఫిలి. 4:6

III. ఆత్మ సహాయము లేకుండా తండ్రి సన్నిధికి చేరలేము. ఎఫె. 2:18

ఎ) క్రీస్తును హృదయములో కలిగి ప్రార్ధించుట. యోహా. 15:7

బి) మన ప్రతివిధమైన ప్రవర్తన ఆత్మద్వారా నడుచుకొనుట. గల. 5:16-18

IV. ఆత్మతో ప్రార్ధించుటకు అర్హతలు.

ఎ) ఆత్మతో బాప్తిస్మము. యోహా. 3:5, 1 కొరి. 12:13, మార్కు 16:16, తీతు 3:5, 1 పేతు. 3:31, కీ. 78:38

బి) ఆత్మను కలిగియుండుట. 1 కొరి. 2:11-16, 3:1-3,16, 6:11,19,20, 2 కొరి. 5:1-5, 6:14-18, 7:1-2

సి) ఆత్మను గూర్చి దేవుని వాగ్ధానము. గల. 3:27, ఎఫె. 1:13, రోమా 8:26

**ముగింపు:**

ప్రార్ధన అనునది క్రైస్తవ జీవన విధానమునకు నిత్యావసర వస్తువులాంటిది. కాబట్టి ప్రార్ధనయందు మెలకువ, పట్టుదల, ఏకాగ్రత అవసరము. ప్రార్ధనతో ఇతరులకు సహయము చేయగలము. ప్రార్ధనకు ముందు మారుమనస్సు అవసరము పాపములను ఒప్పుకొనుట అవసరము.

చెప్పండి　　　　ప్రోత్సహించండి　　　　పంపించండి

# ఉచిత బైబిల్ ట్రైనింగ్

## పురుషులకు, స్త్రీలకు అడ్మిషన్స్ జరుగుచున్నవి

→ 1 సం॥ **(D.Th.)** లేదా 2 సం॥ **(B.Th.)** తెలుగు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు
విద్యార్హతలు : పదవ తరగతి ఫెయిల్ లేక ఆ పైన

→ 1 సం॥ **(D.Th.)** లేదా 3 సం॥ **(B.B.S. or B.D.)** ఇంగ్లీషు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు
విద్యార్హతలు : ఇంటర్ ఫెయిల్ లేక ఆ పైన
**(గ్రీకు, ఇంగ్లీషు నేర్పుట మా ప్రత్యేకము)**

**చేతివృత్తులు** : 1) టైపు 2) టైలరింగ్ 3) కంప్యూటర్ 4) టి.వి. & సెల్‌ఫోన్ నేర్పబడును.

→ **నెలకు 5 రోజుల బైబిల్ ట్రైనింగ్**

వయస్సుతో సంబంధం లేదు, సంఘబేధం లేదు, అన్ని మతశాఖలవారికి మా ఆహ్వానం
పెండ్లి అయినవారు, సంఘకాపరులు లేక సువార్తికులకు మాత్రమే
విద్యార్హతలు : పదవ తరగతి లేక ఆ పైన

**ఒరిజనల్ టి.సి. లేదా మార్క్‌లిస్ట్‌గాని తప్పనిసరిగా తీసుకొనిరావలెను**

## అందరికి నెలసరి స్టైఫండ్ రూ.600

**అందరికి ఉచిత భోజనము, వసతి ఏర్పాటుచేయబడును**

స్తుతి కలుగునుగాక

ఆసక్తి గలవారు ఈ క్రింది చిరునామాను సంప్రదించండి
డైరెక్టర్, పి.టి.స్కూలు, తూరంగి, కాకినాడ-16
ఫోన్: 0884-2342125, సెల్: 9849031095
email: **kedarisetti_2000@yahoo.com**
website: www.preacherstrainingschool.com